ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 227 | పేజీలు: 4 | వెల: రూ.3/- | గురువారం 27 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# జీఎంఆర్ ఏరోపార్క్‌లో సఫ్రాన్ సెంటర్

## వర్చువల్‌గా ప్రారంభించిన మోడీ.. అభినందనలు తెలియచేసిన సిఎం రేవంత్




హైదరాబాద్, నవంబర్ 26 (ప్రభాత ఉదయం): తెలంగాణపై నమ్మకంతో హైదరాబాద్‌ను ఎంచుకున్న సఫ్రాన్‌కు సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. శంషాబాద్ సమీపంలోని జీఎంఆర్ ఏరోపార్క్ లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రముఖ సంస్థ సఫ్రాం నెలకొల్పుతున్న సెంటర్‌ను బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ ఆన్ లైన్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ కొత్త సదుపాయం ఏరోస్పేస్, రక్షణ రంగంలో తెలంగాణ వృద్ధికి ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఇది భారతదేశంలో రాజూగ్రా ఇంజిన్‌ల మొట్టమొదటి మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్ హాల్ (వీ=హా)సెంటర్ అని తెలిపారు. రూ.1,300 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన ఈ స్థానిక ఎంఎస్‌ఎంఈలకు, ఇంజనీరింగ్ కంపెనీలకు కొత్త వ్యాపార అవకాశాలను కల్పిస్తుందన్నారు. ఇవాళ సఫ్రాన్‌కు చెందిన ఎమ్88 మిలిటరీ ఇంజిన్ ఎమ్ఆర్‌వోకు కూడా శంకుస్థాపన చేసుకున్నామని వెల్లడించారు. ఈ ఎమ్ఆర్‌వో భారత వైమానిక దళం, భారత నావికాదళానికి ఎంతో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. హైదరాబాద్.. భారతదేశంలోని ప్రధాన ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్ అని పేర్కొన్నారు. తెలంగాణలో 25 కంటే ఎక్కువ ప్రధాన ప్రపంచ కంపెనీలు, 1,500 కి పైగా ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయన్నారు. తమ ప్రగతిశీల పారిశ్రామిక విధానం, ఎమ్ఎస్ఎమ్ఈ విధానం దేశంలోనే అత్యుత్తమమైన వాటిలో ఒకటిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఏరోస్పేస్ పార్కులు, సెజ్‌లు ప్రముఖ ప్రపంచ కంపెనీల నుంచి అనేక భారీ పెట్టుబడులను ఆకర్షించాయన్నారు. సఫ్రాన్, బోయింగ్, ఎయిర్ బస్, టాటా, భారత్ ఫోర్జ్ వంటి సంస్థలు హైదరాబాద్‌ను తయారీ, పరిశోధన, అభివృద్ధి కోసం ఎంచుకున్నాయని సీఎం తెలిపారు.భారతదేశంలోని ప్రముఖ ఎమ్ఆర్‌వో, ఏరో ఇంజిన్ హబ్‌లలో హైదరాబాద్ ఒకటన్నారు. ఏరోస్పేస్, రక్షణ రంగంలో ఎగుమతులు గత ఏడాది రెట్టింపు అయ్యాయన్నారు. 9 నెలల్లో రూ.30,742 కోట్లకు చేరుకున్నాయని తెలిపారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుంచి తెలంగాణ ఏరోస్పేస్ అవార్డును పొందిందని గుర్తు చేశారు. ఏరోస్పేస్ పెట్టుబడులను ఆకర్షించడానికి నైపుణ్యం చాలా ముఖ్యమైన ప్రమాణమని చెప్పుకొచ్చారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో తెలంగాణ 100 ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లను (ఐటీఐఎస్) అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేసిందని చెప్పారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ విమానాల నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణపై దృష్టి పెడుతోందన్నారు.

30 వేల ఎకరాల విస్తీర్ణంలో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వెల్లడించారు. తమ విజన్‌ను ఆవిష్కరించడానికి డిసెంబర్ 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే తెలంగాణ రైజింగ్ 2047 - గ్లోబల్ సమ్మిట్‌కు అందరినీ ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నామని స్పష్టం చేశారు. బెంగళూరు-హైదరాబాద్‌ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్‌గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ పాటు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.



# గ్రామాల్లో ఎన్నికల కోలాహలం

### గ్రామపంచాయతీలలో అభ్యర్థుల కోసం పార్టీల వేట
### రహస్య మంతనాల్లో నాయకులు బిజీబిజీ
### గద్వాల నియోజకవర్గంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, ఎన్ హెచ్ పిఎస్, స్వతంత్ర అభ్యర్థుల పోటాపోటీ.. జనరల్ స్థానాల్లో తీవ్ర పోటీ
### కొన్ని గ్రామాల్లో కత్తి మీద సాముల అభ్యర్థుల ఎంపిక

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) గద్వాల నియోజకవర్గంలో ఆయాగ్రామాల్లో ఓట్ల పండగ మొదలైంది. రెండు ఏళ్లుగా ఎదురుచూసిన ఆశావాహులను బుజ్జగించే ప్రయత్నంలో పడ్డాయి ఆయా పార్టీలు..రహస్య మంతనాలకు వేదికైనా దాబాలు, గ్రామ శివారులు, పంటపొలాలు, మామిడితోటలు కళకళలాడుతున్నాయి. కేటిదొడ్డి, ధరూర్, గద్వాల, గట్టు మండలంలోని చాలా గ్రామాల్లో పోటీ తీవ్రంగా ఉంది. ముఖ్యంగా జనరల్ స్థానాల్లో అన్ని పార్టీల అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తామంటే తాము సర్పంచ్ అభ్యర్థికి పోటీ చేస్తామని చెబుతున్నారు. దీంతో అభ్యర్థుల ఎంపిక ఆయా పార్టీలకు కష్టతరంగా మారింది. ఆయా గ్రామాల్లో జనరల్ రావడంతో అక్కడ పోటీపడే అభ్యర్థుల సంఖ్య కూడా పెరిగింది.దీంతో ఎవరిని బుజ్జగించాలో పార్టీలకు అర్థం కావడం లేదు.అధికార పార్టీలో పోటీ కోసం ముగ్గురు నలుగురు అభ్యర్థులు కసరత్తు చేస్తున్నారు. దీంతో అభ్యర్థులను ఎంపిక చేయడం పార్టీ అధిష్టానానికి కత్తి మీద సాములా మారింది.

# జలమండలిలో "సంవిధాన్ దివస్"!






ఖైరతాబాద్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) జలమండలిలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఈడీ మయాంక్ మిట్టల్ హాజరు అయ్యారు. పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ రాజ్యాంగ ప్రవేశికను చదివి అధికారులు, ఉద్యోగులతో రాజ్యాంగంపట్ల పూర్తి అవగాహన కలిగి ఉంటామని, పరిరక్షణకు కృషి చేస్తామని ప్రమాణం చేయించారు.ఈ సందర్భంగా ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని, రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగించడానికి పాటు పడాలని తెలిపారు. రాజ్యాంగ ఔన్నత్యాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ పద్మావతి, సీజీఎంలు, జీఎంలు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

### రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణిలి కుముదిని




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలను రాష్ట్రంలోపకడ్బందీగా నిర్వహించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి అదనపు డి జి పి మహేష్ భగవత్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. రిజర్వేషన్లు, విడతల వివరాలు పోలింగ్ కేంద్రాలు, జియో లోకేషన్, టి ఈ పోల్ పోర్టల్ లో నమోదు చేయాలని, పోర్టల్ లో గ్రీవెన్స్ ఫ్లాట్ ఫామ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. దరఖాస్తులు, ఫిర్యాదుల పరిష్కారానికి నోడల్ అధికారిని నియమించి రాష్ట్ర ఎన్నికల కమిషన్ ద్వారాతెలుపబడిన ఫిర్యాదులను 3 రోజులలోగాపరిష్కరించేలాచర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలుజరిగేలా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని, ఉల్లంఘనకు గురైనట్లయితేఫిర్యాదులను స్వీకరించి త్వరగా పరిష్కరించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల జియో కోఆర్డినేటర్స్, మ్యాప్ వివరాలు టి ఈ పోల్ పోర్టల్ లోనమోదు చేయడం జరిగిందని, పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు అయినవెలుతురు, ర్యాంపు, త్రాగునీరు, వెబ్ కాస్టింగ్, సి సి కెమెరాలు,సామాగ్రి ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పంపిణీ కేంద్రాలు మండలకేంద్రాలలోని ఏర్పాటు చేయాలని, ఫ్లయింగ్ సర్వేయలెన్స్ బృందం, స్టాటిస్టిక్ సర్వేయలెన్స్ బృందం, వీడియో సర్వేయలెన్స్ బృందం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ లను ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్ లను కౌంటింగ్ కు 3 రోజుల ముందుగా సిద్ధం చేయాలని, పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.అదనపు డి జి పి మాట్లాడుతూ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నగదు సీజ్ చేసే సమయంలో అన్నివివరాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సీజ్ చేయాలన్నారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణ మాట్లాడుతూ... రాష్ట్రఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో 2వ సాధారణ పంచాయితీ ఎన్నికలను అధికారుల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలో 526 గ్రామ పంచాయతీలకు గాను 52 క్లస్టర్లుకు సంబంధించి మొదటి విడతలో కొత్తూరు, నందిగామ, కేశంపేట్, కొందుర్గ్, చౌదర్ గూడ, ఫారూక్ నగర్, శంషాబాద్ మండలాలలోని 174 సర్పంచ్, 1530 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 54 క్లస్టర్లుకు సంబంధించి 2వ విడతలోశంకర్ పల్లి, మొయినాబాద్, చేవెళ్ళ, షాబాద్, అమన్ గల్ కడ్తాల్ తలకొండపల్లిమండలాలలోని 178 సర్పంచ్, 1540 వార్డు సభ్యుల స్థానాలకు, 56 క్లస్టర్లుకు సంబంధించి 3వ విడతలో అబ్దుల్లాపూర్మెట్, ఇబ్రహీంపట్నం,యాచారం, మంచాల్, మాడ్గుల్, మహేశ్వరం, కందుకూర్ మండలాలలోని 174 సర్పంచ్, 1598 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఫ్లయింగ్, స్టాటిస్టిక్, వీడియో సర్వేయలెన్స్ బృందాలు, ఎంసిఎంసి, మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలోనిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ కృష్ణ రెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, నోడల్అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భద్రత కల్పించడంలో పోలీస్ అధికారులు విశ్వాసం పెరగాలి





## సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, నవంబర్ 26,(ప్రభాత ఉదయం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లోని ఐపీఎస్ ఆఫీసర్ ట్రైనీలకు ధైర్యమైన పోలీసింగ్ విజన్‌ను వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని అత్యాధునిక కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించిన సందర్భంగా 77 ఆర్ఆర్ బ్యాచ్‌కు చెందిన నలుగురు ఐపీఎస్ ఆఫీసర్ ట్రైనీలు - అయాషా ఫాతిమా, మంధారే సోహం సునీల్, మనీషా నెహ్రా, రాహుల్ కాంత్ - లకు స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు. ఈ సెషన్‌కు తెలంగాణ పోలీస్ అకాడమీ (టిజిపిఎ) డైరెక్టర్ అభిలాషా బిష్ట్ ఐపిఎస్ సహా సీనియర్ అధికారులు హాజరయ్యారు.

**ఆధునికీకరణ , నూతన యుగ పోలీసింగ్ ప్రాధాన్యతలు**

అభివృద్ధి చెందుతున్న నేరాల నమూనాలు , ప్రజల అంచనాల దృష్ట్యా తెలంగాణ పోలీసులలో ఆధునీకరణ,అనుకూలత యొక్క తక్షణ అవసరాన్ని ముఖ్యమంత్రి నొక్కి చెప్పారు. ఆఫీసర్ ట్రైనీలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ... నేరాలు సాంప్రదాయ భౌతిక డొమైన్‌ల నుండి సంక్లిష్టమైన సైబర్ ల్యాండ్‌స్కేప్‌లకు వేగంగా మారాయని ఆయన హైలైట్ చేశారు. సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, ఆర్థిక నేరాలు ,ఉగ్రవాద సంబంధిత దర్యాప్తులలో నైపుణ్యాన్ని పెంపొందించడంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు, ఈ ఆధునిక సవాళ్లకు హైదరాబాద్ ఒక హాట్‌స్పాట్‌గా ఆవిర్భవించడాన్ని గుర్తించారు.

**స్పెషలిస్ట్ శిక్షణ , సాంకేతిక స్వీకరణ**

డిజిటల్ ఫోరెన్సిక్స్, మాల్వేర్ విశ్లేషణ , సైబర్ దర్యాప్తులలో నిరంతర అభ్యాసం , అధునాతన శిక్షణ యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. పెరుగుతున్న అధునాతన క్రిమినల్ నెట్‌వర్క్‌ల కంటే ముందు ఉండటానికి అన్ని అధికారులు %ూ×% , డ్రోన్ టెక్నాలజీతో సహా తాజా సాంకేతిక సాధనాలు మరియు ఉత్తమ పద్ధతులను అవలంబించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

**విపత్తు సంసిద్ధత జనసమూహ నిర్వహణ**

వాతావరణ మార్పుల ప్రభావాన్ని మరియు విపత్తు సంబంధిత సంఘటనల పెరుగుదలను గుర్తించిన ముఖ్యమంత్రి రెడ్డి, విపత్తు నిర్వహణ , వాతావరణ ప్రతిస్పందన శిక్షణను పోలీసు పాఠ్యాంశాల్లో సమగ్రపరచాలని సూచించారు. మేడారం జాతర మరియు గోదావరి పుష్కరాలు వంటి ప్రధాన కార్యక్రమాలను ప్రస్తావించడం ద్వారా పెద్ద ఎత్తున జనసమూహ నియంత్రణలో నైపుణ్యం సాధించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. మహా కుంభమేళా వంటి దేశవ్యాప్తంగా జరిగే కార్యక్రమాల నుండి అనుభవజ్ఞులైన బృందాలతో సహకారం తెలంగాణ అధికారుల నైపుణ్యాన్ని పెంపొందించడానికి సిఫార్సు చేయబడింది.

**భాష , సాంస్కృతిక సున్నితత్వం యొక్క ప్రాముఖ్యత**

సమర్థవంతమైన కమ్యూనికేషన్ పాత్రను హైలైట్ చేస్తూ, మెరుగైన పౌరుల నిశ్చితార్థం , విశ్వాసం కోసం అధికారులను తెలుగులో ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని ముఖ్యమంత్రి కోరారు. సాంస్కృతిక సున్నితత్వం , అట్టడుగు స్థాయి సంబంధాలను ప్రజా-స్నేహపూర్వక పోలీసింగ్‌కు అవసరమైన లక్షణాలుగా ప్రదర్శించారు.

**ఉన్నత ప్రమాణాలు , ప్రజా విశ్వాసం పట్ల నిబద్ధత**

అత్యున్నత ప్రమాణాలైన నైతిక ప్రవర్తన, పారదర్శకత మరియు వేగవంతమైన పౌర ప్రతిస్పందనను కాపాడాలని ముఖ్యమంత్రి అధికారులందరినీ కోరారు. నిరంతర అభివృద్ధి , ప్రపంచ ఉత్తమ పద్ధతులకు, ప్రజా భద్రతను నిర్ధారించడం, శాశ్వత సమాజ విశ్వాసాన్ని పెంపొందించడం పట్ల తెలంగాణ పోలీసుల నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు.

# గ్రామ పంచాయతీ' ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి





గ్రామపంచాయతీ ఎన్నికలపై అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం)గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఆర్డీఓలు, ఎం.పీ.డీ.ఓలు, ఎం.పీ.ఓలతో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు తావులేకుండా నిబంధలను తు.చతప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో సాఫీగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనేరాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, పోస్టర్లను, ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల గోడలపై రాతలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. ఏదశలోనూ అలసత్వానికి తావు ఇవ్వకూడదని, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకుఅనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు. నిఘా బృందాలను నియమించి, పకడ్బందీగా కోడ్ అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఓటర్లనుప్రభావితం చేసే చర్యలను ఎక్కడికక్కడ నిరోధించాలని, మద్యం, డబ్బు పంపకాలు, ఇతర ప్రలోభాలకు గురి చేసే వస్తువుల పంపిణీపై నిఘా ఉంచాలన్నారు. ఓటరు జాబితాను మరోమారు నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లు గమనిస్తే తమ దృష్టికి తేవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రిని జాగ్రత్తగా సరి చూసుకోవాలనిఅన్నారు. పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఎక్కడైనా సదుపాయాలు లేకపోతే యుద్ధప్రాతిపదికన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. తాగునీరు, టాయిలెట్స్, ఫర్నీచర్, విద్యుత్, లైటింగ్ వంటి వసతులు ఉండేలా చూసుకోవాలని అన్నారు. సర్పంచ్, వార్డు స్థానాల రిజర్వేషన్ల జాబితాను మరోమారు పరిశీలించుకోవాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్నిప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ,నిబంధనలకు అనుగుణంగా పూర్తిపారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణతో ముడిపడిన అంశాలపై, నియమావళి ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులను గడువు లోపు పరిష్కరించాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జెడ్పీ సీ.ఈ.ఓకృష్ణారెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సురేశ్ మోహన్, నోడల్ అధికారులు,ఆర్డీఓలు, ఎంపిడిఓలు, పాల్గొన్నారు.



అల్వాల్ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం ధ్వజారోహణ కార్యక్రమంలో భక్తులు

# అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (అల్వాల్) నవంబర్ 26 (ప్రభాత ఉదయం): టెంపుల్ అల్వాల్ లో వెలసిన చారిత్రాత్మక శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఆచార్య విజయ సారధి అర్చక బృందం రఘు పంతులు ,వంశీ పంతులు, శ్రీనివాస్ పంతులు ,రమణ పంతులు ఆంధ్వర్యంలో యాగం నిర్వహించి ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య చైర్మన్ రాజగోపాల్ సైన్చర్ , ఆలయ ఈవో వీరేశం ఆలయ పునరుద్ధరణ కమిటీ ప్రతినిధులు వెంకటరామిరెడ్డి, నిమ్మ సుమతి ,నిమ్మ అశోక్ రెడ్డి, రామచంద్ర, బాలకృష్ణ, సత్యనారాయణ, శివరామకృష్ణ, నాగేష్ తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




అల్వాల్ కాశీపురం కాలనీ పార్కు లో హైడ్రా బోర్డు ఏర్పాటుతో హర్షం వ్యక్తం చేసిన కాలనీ వాసులు..

# కాశిపురం కాలనీ పార్కును అభివృద్ధి చేయాలి

## కాలనీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ ) నవంబర్ 26 ( ప్రభాత ఉదయం ):- కాశీపురం కాలనీ పార్కును అభివృద్ధి చేయాలని కాలనీ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి అన్నారు. బుధవారం కాశీపురం కాలనీ అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ జొన్నబండ పరిధిలోని కాశీపురం కాలనీ పార్క్ లో హైడ్రా సీఐ మల్లేశ్వర్ ఆద్వర్యంలో హైడ్రా బోర్డు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... పార్కు అన్యాక్రాంతం కాకుండా కాలనీ లోని పార్కు ను కాపాడుకోవడం కోసం హైడ్రా కమిషనర్ రంగనాథ్ ను కలిసామని చెప్పారు. తక్షణమే స్పందించి అల్వాల్ సీఐ మల్లేశ్వర్ కి చెప్పి బోర్డు ఏర్పాటు చేయించినందుకు రంగ నాథ్ కు హైడ్రా సిబ్బందికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అల్వాల్ సీఐ మల్లేశ్వర్ ను శాలువాతో సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ మన్మధ రెడ్డి, కాలనీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, కాలనీ ప్రతినిధులు మహీపాల్ రావు, రమేశ్, రామ్ రెడ్డి, సతీష్ శర్మ, శ్రీలత, స్వేత, కల్యాణి, శ్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# కొత్తకోటలో అంబరాన్నంటిన అయ్యప్ప నామస్మరణ

కొత్తకోట, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో శుబ్రహ్మణ్య షష్టి పురస్కరించుకుని ఏర్పాటుచేసిన మహా పడిపూజ కావడి సేవ కార్యక్రమం అంగరంగ వైభవంగా మహా ఆర్భాటంగా కొనసాగింది శ్రీశ్రీశ్రీ గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఈ యొక్క మహా పడిపూజ కార్యక్రమం ఉదయం 4 గంటలకు గణపతి హోమంతో ప్రారంభించి స్థానిక అంబా భవాని ఆలయంలో స్వామివారికి అభిషేకించే కలశాలను , పాలతో నింపిన కావడులను పూజా కార్యక్రమాలు నిర్వహించి అక్కడి నుండి మేళ తాళాలు భాజా భజంత్రీలు కోలాటాలు బతుకమ్మలతో శోభాయాత్రగా శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప అన్నదాన క్షేత్రానికి చేరుకొని అక్కడ గణపతి , సుబ్రహ్మణ్య స్వామి , హరిహర పుత్ర అయ్యప్ప స్వామి వారికి పంచామృతాలతో త్రిమూర్తులకు అష్టాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అయ్యప్పలు చేసే నృత్యం ఆద్యంతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. బుధవారం సాయంత్రం మహా పడి పూజా కార్యక్రమం ఉ ంటుందని శ్రీ గోపాలకృష్ణ గురుస్వామి తెలిపారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు ధూపం నాగరాజు , ప్రధాన కార్యదర్శి పొగాకు అనీల్ , కోశాధికారి విశ్వనాథం గంగాధర్ , ఉపాధ్యక్షులు లింగేశ్వర్ , అర్చకులు జోషి రవికాంత్ , జంగం నటరాజ్, అనీల్ , గురు స్వాములు ఉమా మహేశ్వర రెడ్డి , కండే నరేష్ , నరేంధర్ రెడ్డి, రఘువేంద్ర చారి , మోహన్ రెడ్డి , కవీంధర్ రెడ్డి , మద్దిగట్ల బాలకృష్ణ , సత్యం సాగర్ , వేముల సుధాకర్ రెడ్డి , రాజశేఖర్ , భాస్కర్ రెడ్డి , రవి రెడ్డి , లక్ష్మీ నారాయణ యాదవ్ , , నరేష్ స్వామి , భాస్కర్ , రాజశేఖర్ , నితిన్ చారి , వేముల సంతోష్ , విశ్వనాథం సాయి భీమ కిషోర్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు





ఏ డి ఈ రవీందర్ ను సన్మానిస్తున్న హెచ్ 82 ఉద్యోగ సంఘం ప్రతినిధులు

# ఏడీఈగా పదోన్నతి పొందిన ఏ ఈ రవీందర్

## పదోన్నతి పొందిన రవీందర్‌ను సన్మానించిన విద్యుత్ హెచ్-82 యూనియన్ నాయకులు



ఏడిగా పదోన్నతి పొందిన రవీందర్ సన్మానిస్తున్న యూనియన్ ల ప్రతినిధులు

రాజేంద్రనగర్, నవంబర్ 26(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ డివిజన్ పరిధిలో గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ గా పనిచేస్తున్న రవీందర్ చారి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు. బుధవారం ఏడిఈ గా పదోన్నతి పొందిన రవీందర్ ను గగన్ పహాడ్ సెక్షన్ కార్యాలయంలో హెచ్ -82 యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ ప్రెసిడెంట్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. రవీందర్ను సన్మానించిన వారిలో రాజేంద్రనగర్ డివిజన్ ప్రెసిడెంట్ అనిల్, డివిజన్ సెక్రెటరీ సిద్ధులు , కార్యదర్శులు రాములు , సురేష్, రత్నాకర్ , సుదీర్ లు ఉన్నారు.

# అందెశ్రీ గొంతు ఎన్నటికీ మూగబోదు

## వెయ్యి మంది చిన్నారులతో అందెశ్రీ కి గీతాలాపన తో ఘన నీరాజనం

## రవీంద్ర భారతిలో సాయి అలేఖ్య సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు

## అలరించిన ఐడిఎ బొల్లారం వశిష్ట పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమం







పటాన్ చెరు, నవంబర్ 26( ప్రభాత ఉదయం): ఇటీవల పరమపదించిన తెలంగాణ కవి అందెశ్రీ స్మృతిలో నీరాజనం కార్యక్రమం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఆద్యంతం అద్భుతంగా నిర్వహించారు. వెయ్యి మంది చిన్నారులతో చేపట్టిన సామూహిక గీతాలాపన తో అందెశ్రీ కి నీరాజనం అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. అందెశ్రీ గొంతు మూగ పోలేదని ఆ గొంతు ఎప్పటికీ సజీవంగానే ఉంటుందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఐడిఎ బొల్లారం మున్సిపల్ పరిధిలోని వశిష్ట పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించాయి. పాఠశాల కరెస్పాడెంట్ నాగులపల్లి లోకనాథం నేతృత్వంలో పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు వీనుల విందుగా అలరించడం పట్ల లోకనాథం ఆయా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనసభ సభ్యులు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత


గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కోడ్ నిబంధనలమేరకు అక్రమంగా తరలిస్తున్న మద్యంను గద్వాల రూరల్ పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు. అనంతపురం గ్రామానికి చెందిన నాగేషు శేఖర్ ల ఆదేశాల మేరకు అనంతపురం గ్రామానికి చెందిన ముష్టి నారాయణ టిఎస్ 33 టి 3741 నంబర్ గల వాహనంలో జమ్మిచెడు రేణుక వైన్ షాప్ నుండి 18 కాటన్ మద్య%శీ% తరలిస్తున్న క్రమంలో పోలీసులు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మద్యం కార్టూన్లు

# శివరాంపల్లి ఊర చెరువు, నూర్ మహమ్మద్ కుంట, శిలాన్ చెరువు కబ్జాలపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు





జాగృతి సమితి అధ్యక్షురాలు కవిత ఫిర్యాదు చేసిన పత్రం



హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేస్తున్న తెలంగాణ జాగృతి సమితి నాయకులు చలసాని విష్ణుమూర్తి

## కాటేదాన్ సర్వేనెంబర్ 115 ప్రభుత్వ భూమి కబ్జాపై హైడ్రా కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

రాజేంద్రనగర్, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి లో గల ఊర చెరువు, నూర్ మహమ్మద్ కుంట, శిలాన్ చెరువు, బాబుల్ రెడ్డి నగర్ లోని నరసబ్బాయికుంట లు, పిల్లర్ నెంబర్302 వద్దగల కాటేదాన్ సర్వేనెంబర్ 115 ప్రభుత్వ భూమి కబ్జాలపై హైడ్రా కమిషనర్ కు మాజీ ఎంపీ, తెలంగాణ జాగృతి సమితి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. బుధవారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జనం బాటలో స్థానిక నాయకులు రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శివరాంపల్లి గ్రామం లో ఊర చెరువు, శిలాన్ చెరువు, నూర్ మహమ్మద్ కుంట కబ్జాలపై కవిత దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై హైడ్రా కమిషనర్ కు జాగృతి అధ్యక్షురాలు కవిత రాసిన లెటర్ ను జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగ రెడ్డి, , చలసాని విష్ణుమూర్తి ,నాగని ప్రకాష్, ఎర్ర శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ యాదవ్ లు హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ కు అందజేశారు. ఈ సందర్భంగా హైడ్రాక్ కమిషనర్ రంగనాథ్ తెలంగాణ జాగృతి సమితి నాయకులు రాజేంద్రనగర్ లోని చెరువులు, ప్రభుత్వ భూముల కబ్జాలపై ఇచ్చిన ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారని నాయకులు తెలిపారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని పక్కాగా అమలు చేయాలి: కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం)గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.బుధవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అన్ని మండలాల తహసిల్దార్లతో ఎన్నికల విధులకు సంబంధించి నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఆయా మండలాల్లోని ఎంపీడీవోలకు ఎన్నికల్లో సహకరించేందుకు తహసిల్దార్లకు బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తహసీల్దార్లు సహకరించాలని అన్నారు. ఎన్నికల్లో అవసరం మేరకు జిపిఓ లకు విధులు కేటాయించి వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ గురువారం నుంచి ప్రారంభమవుతున్నందున ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించాలన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నందున కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలకు సంబంధించిన చెక్కుల పంపిణీ చేయకూడదని, ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరై నిర్మాణంలో ఉన్న వాటికి ఇబ్బంది లేదన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ని అనుసరించి ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న రాజకీయ ప్రముఖుల విగ్రహాలకు ముసుగులు వేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ భవనాలపై, విద్యుత్ పోల్స్, నియంత్రికల గోడలపై ఎలాంటి రాజకీయ పార్టీల ప్రచార రాతలు రాయకూడదని, అభ్యర్థుల ప్రచారానికి సంబంధించిన పోస్టర్స్ అతికించరాదని తెలిపారు. ప్రైవేటు భవనాలపై పోస్టర్స్ అతికించడం, ప్రచార రాతల



గ్రామపంచాయతీ ఎన్నికలపై సమీక్ష సమావేశంలో అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ ,నర్సింగ్ రావు లు

విషయంలో సంబంధిత యజమానుల అనుమతి తప్పకుండా తీసుకునేలా అభ్యర్థులకు సూచించాలన్నారు. అభ్యర్థులు తిరిగేందుకు వాహనాల అనుమతి సంబంధిత తహసిల్దార్లు ఇవ్వాల్సి ఉంటుందని, వార్డు సభ్యులుగా పోటీ చేసే వారికి అవసరం లేదన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లకు చీరల పంపిణీ, ఇతరాత్ర ప్రలోభాలకు గురి చేయకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. పోలింగ్కు 48 గంటల ముందుగానే ఎన్నికల ప్రచారాన్ని ముగించేలా అభ్యర్థులకు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలన్నారు. శాంతిభద్రతల విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు తహసిల్దారులు మిగతా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ బాధ్యతాయుతంగా తమ విధులు నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, డిపిఓ నాగేంద్రం, ఆయా మండలాల తహసిల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం: రేవంత్ రెడ్డి

**ఆహ్వానం పలకాల్సిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా సిద్ధం చేసుకోవాలని సూచన**

**ఆహ్వానితులకు ఎక్కడా లోటు రానీయకూడదన్న ముఖ్యమంత్రి**

**ఒక్కో ఈవెంట్ బాధ్యతను ఒక్కో అధికారికి అప్పగించాలని ఆదేశం**

**హైదరాబాద్, నవంబర్ 26 (ప్రభాత ఉదయం)**

డిసెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సదస్సు ఏర్పాట్లపై హైదరాబాద్ నగరంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సదస్సుకు కేంద్ర మంత్రులతో పాటు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితాను సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఆహ్వానితులకు ఎక్కడా లోటు రాకుండా చూడాలని ఆయన అన్నారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో



విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న ఉన్నతాధికారులు

బుద్వేల్, నవంబరు 26 (ప్రభాత ఉదయం) ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్ ఛాంబర్ లో టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు , నాన్ టీచింగ్ ఉద్యోగులు బుధవారం మెరుపు నిరసనకు దిగారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల పట్ల కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రిజిస్ట్రార్ డాక్టర్ జీ ఈ సీ హెచ్ విద్యాసాగర్ దృష్టికి తీసుకు వచ్చారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) అధ్యక్షులుగా ఉన్న డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డిని నిబంధనలకు విరుద్ధంగా మూడు నెలల క్రితం రుద్రూరు కు బదిలీ చేసినట్లు తెలిపారు. టాసా అధ్యక్షుడుగా ఉన్నవారు రాజేంద్రనగర్ ప్రధాన కార్యాలయంలోనే ఉండాల్సి ఉంటుంది. అధ్యాపకులు, శాస్త్రవేత్తల సమస్యలపై ఆయన వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ ల దృష్టికి తీసుకు వెళ్లాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు టాసా అధ్యక్షులుగా ఉన్న వారు హెడ్ క్వార్టర్స్ లోనే ఉన్నారు. కావాలనే వైస్ చాన్సలర్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. టాసా లో ఉన్న మరో ఇద్దరిని కూడా వారు పనిచేస్తున్న చోటనే ఇతర విభాగాలకు బదిలీ చేశారు. మేము టాసా ప్రతినిధులను కూడా వదలమని సంకేతాలు ఇవ్వడానికే ఇలా చేశారని అంటున్నారు. టాసా ప్రతినిధులను బదిలీ చేయవద్దని, చేసిన వారిని వెనుకలకు రప్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

**టాస ప్రతినిధులను బదిలీ చేయవద్దనే నిబంధన లేదు : వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య**

టాసా ప్రతినిధులను బదిలీ చేయకూడదని నిబంధన ఏమి లేదు. విశ్వవిద్యాలయంలో కళాశాలలు, సీట్లు



పెంచినందున బదిలీలు చేయడం జరుగుతుంది. టాసా అధ్యక్షులుగా ఉన్న డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డి ని ఆయన కోరిక మేరకే బదిలీ చేయడం జరిగింది. శిక్షణ , పరిశోధనలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించాలి





**జిల్లా కలెక్టర్ సంతోష్.**

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26(ప్రభాత ఉదయం) గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు.బుధవారం గద్వాల ఐడిఓసి లోని సమావేశపు మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఆయా మండలాల రిటర్నింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ నియమ, నిబంధనలపై నిర్వహిస్తున్న శిక్షణపై పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో సంబంధిత అధికారులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందని, పరస్పరం సమన్వయంతో పని చేస్తూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సాఫీగా జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఏ దశలోనూ అలసత్వానికి తావు లేకుండా, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అనుక్షణం జాగరూకతతో వ్యవహరించాలని సూచించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో నియమిస్తూ, ఎన్నికల విధుల పట్ల పరిపూర్ణ అవగాహన కల్పించేలా శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు.నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు.నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోలింగ్, కౌంటింగ్ తదితర అన్ని ప్రక్రియలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నియమ, నిబంధనలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డిపిఓ నాగేంద్రం, శిక్షణ జిల్లా నోడల్ అధికారి రమేష్ బాబు, మాస్టర్ ట్రైనర్స్ నరేష్, జహీరుద్దీన్, అగస్టీన్, విష్ణు, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు


శ్రీ శ్రీ శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి, రిటైర్డ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ కొండారెడ్డి


నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి, భీమ్ రెడ్డి

## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న సీనియర్ నాయకులు భీమ్ రెడ్డి

**నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమిరెడ్డి దంపతులు**

కొత్తకోట, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) పేదల తిరుపతి శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి వనపర్తి జిల్లా సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి , రిటైర్డ్ విద్యుత్ ఏఈ కొండా రెడ్డి , ఉద్యోగి జగదీశ్ లు శనివారం దర్శించుకుని స్వామి వారి ఆశీస్సులు స్వీకరించారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులుకొత్తకోట మండలంలోని పుల్లారెడ్డి కుంట తాండ (అప్పరాల) లో చంద్రు నాయక్ లక్ష్మీ కూతురు శారద, విలియంకొండ తాండ కు చెందిన శంకర్ నాయక్ ల వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ మార్కెట్ చైర్మన్ మూలమల్ల రాజేశ్వరి భీమ్ రెడ్డి , నాటవెల్లి మాజీ ఎంపిటిసి లక్ష్మణ్ నాయక్ (కాదు నాయక్), ఫీల్డ్ అసిస్టెంట్ సీత మొగలన్న, కుటుంబ సభ్యులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


స్వగ్రామం భూ రెడ్డి పల్లి లో నిర్మించిన గృహ ప్రవేశంలో ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి


ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, సతీమణి బండ్ల జ్యోతి లకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి

## స్వగ్రామం భూ రెడ్డిపల్లిలో నూతన గృహప్రవేశం పూజలు చేసిన బండ్ల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, జ్యోతి దంపతులు

గద్వాల జిల్లా ప్రతినిధి (ధరూర్), నవంబర్ 26(ప్రభాత ఉదయం) గద్వాల జిల్లా ధరూర్ మండల్ బురెడ్డిపల్లి గ్రామంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి గృహప్రవేశ వేడుకలు నిర్వహించారు. ఈ గృహప్రవేశ వేడుకల్లో మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, కొత్తకోట మండల సీనియర్ నాయకులు మూలమల్ల వెంకటేశ్వర్ రెడ్డి దంపతులు పాల్గొని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి, జ్యోతి దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.


వేం నరేందర్ రెడ్డి కి పూల మొక్క అందజేస్తున్న రాజీవ్ రెడ్డి

## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు వేం నరేంద్ర రెడ్డి ని ఇటీవల గద్వాల జిల్లా డిస్టిక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నియమితులైన ఎం రాజీవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు . ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ...గద్వాల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజీవ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మీ మీద నమ్మకం తో యువకులను ప్రోత్సహిస్తూ, పార్టీ కోసం కష్టపడ్డ మీ లాంటి నాయకులకు న్యాయం చేయాలి అన్ని మిమ్మల్ని డీసీసీ అధ్యక్షులుగా నియమించడం జరిగిందన్నారు. గద్వాల్ జిల్లా లో స్థానిక సంస్థ ఎన్నికలో అన్ని స్థానంలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగురవేయాలి , ఎలాగైతే యూత్ కాంగ్రెస్ లో కష్టపడి పని చేశారో అల్లాగే జిల్లా లో ఉన్న నాయకులను అందరినీ కలుపుకొని పార్టీ ని మరింత పటిష్టం చేయాలన్నారు. డిసిసి అధ్యక్షులు రాజీవ్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలు, యువతకు స్థానం లభిస్తుందని నిరూపించారన్నారు. తాను చేసిన పార్టీ సేవలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నేతలు రాహుల్ గాంధీ , ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పదవి కట్టబెట్టారని సంతోషం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ఘనవిజయం సాధించే విధంగా సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు.



రాజ్యాంగాన్ని పరిరక్షిద్దాం అంటు ప్రతిజ్ఞ చేస్తున్న జాతీయ చిరు ధాన్యాల పరిశోధన సంస్థ ఉద్యోగులు




రాజేంద్రనగర్‌లోని భారతీయ వరి పరిశోధనా సంస్థ లో జరిగిన రాజ్యాంగ దినోత్సవం లో పాల్గొన్న ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం



రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దళిత సంఘాల నాయకులు క్యాసారం శంకర్ రావు మాదిగ, వీరలపల్లి మహేష్ కుమార్ తదితరులు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన రాజ్యాంగ దినోత్సవం లో పాల్గొన్న పచ్చ అనిత తదితరులు

# రాజేంద్రనగర్‌లో రాజ్యాంగ దినోత్సవం

రాజేంద్రనగర్, నవంబరు 26 (ప్రభాత ఉదయం) భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా బుధవారం రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్నేహాంజలి వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ అనిత ఆద్వర్యంలో రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు . విద్యార్థులకు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగం చదవాలన్నారు. రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను పొందుకోవాలంటే దానిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అమరేందర్, మాజీ కౌన్సిలర్ వై శ్రీధర్ పత్యార నరసింహ , గొడుగు సంజీవ , మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు పంబల రాజు, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షుడు మంగళవారం శ్రీనివాస్, క్రాంతి రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 29 తేదీన జరగనున్న దీక్ష దివస్‌ను విజయవంతం చేయాలి

## బిఆర్ ఎస్ నాయకుల పిలుపు

పటాన్ చెరు నవంబర్ 26(ప్రభాత ఉదయం): ఈనెల 29 న నిర్వహించ తలపెట్టిన దీక్ష దివస్ ను విజయంగా మార్చేందుకు నిర్వహించిన సన్నాహక సమావేశం దీక్ష దివస్ కార్యక్రమం విజయవంతం కావాలని పిలుపు ఇచ్చింది. బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకైన దీక్ష దివాస్ అనేది కేవలం ఒక కార్యక్రమం కాదు, తెలంగాణ పుట్టుకకు మార్గం వేసిన మహా ఉద్యమ స్ఫూర్తి ఆ స్ఫూర్తిని తిరిగి జ్ఞాపకం చేసే రోజు అని పేర్కొన్నారు.బుధవారం పటాన్ చెరు లో జిల్లా పార్టీ అధ్యక్షులు చింత ప్రభాకర్ రెడ్డి మరియు సంగారెడ్డి ఎమ్మెల్యే గారి ఆధ్వర్యంలో జరిగిన



ఈ సమావేశంలో, నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని జై తెలంగాణ నినాదాలతో కార్యక్రమాన్ని ఉత్సాహభరితంగా నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామం, ప్రతి బూత్, ప్రతి కార్యకర్త ప్రజలతో కలిసి 29వ తేదీన భారీ స్థాయిలో జన సమీకరణ చేసి దీక్ష దివస్‌ను విజయంగా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఇతర నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు జడ్పీటీసీలు ఎంపీటీసీలు మండల పార్టీ అధ్యక్షులు ,పటాన్చెరు పట్టణ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్, తొంట అంజయ్య యాదవ్, గ్రాములు గౌడ్, పలువురు నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం పవిత్ర గ్రంథం

## రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని అంబేద్కర్ విగ్రహానికి నివాళులు



పటాన్ చెరు నవంబర్ 26(ప్రభాత ఉదయం): భారత రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకుని పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగం ఒక పవిత్ర గ్రంథం అని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి మౌలిక విలువలను ప్రతి భారత పౌరునికి ప్రసాదించిన పవిత్ర గ్రంథం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దూరదృష్టి, కృషి, త్యాగాలతో రూపొందిన ఈ రాజ్యాంగం నిర్దేశించిన సూత్రాలు పాటించడం, సమాజ అభివృద్ధి కోసం పనిచేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్, రుద్రారం శంకర్, బల్వంత్, బైండ్ల కుమార్, వెంకటేష్, విజయ్, రాములు, మధు మరియు ఎంపిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నంది వడ్డేమాన్‌లో ఇందిరమ్మ చీరల పంపిణీ

బిజినేపల్లి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం) బిజినేపల్లి మండల పరిధిలో నంది వడ్డేమాన్ గ్రామంలో ఇందిరమ్మ చీరలను మహిళలకు స్థానిక నాయకులు పంపిణీ బుధవారం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నాణ్యమైన చీరలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర సియం రేవంత్ రెడ్డి సిరిసిల్లలోని చేనేత కార్మికులతో ప్రత్యేకంగా చీరలను తయారు చేయించారుమహిళా సంఘాలతో పాటు ప్రతి ఇంటి మహిళలకు ఈ చీరలు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.మహిళా సంఘాలతో పాటు ప్రతి మహిళకు చీరలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు మ్యాతరి చంద్రకళ.కాంగ్రెస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి. కదారి వెంకటయ్య. డాక్టర్ వేణు. మ్యాతరి సత్యం. బుక్కు కీపర్ మ్యాతరి నాగయ్యలు పాల్గొన్నారు.

# కార్తిక్ గురుస్వామి నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న భక్తులు



బుద్వేల్, నవంబరు 26 (ప్రభాత ఉదయం): రాజేందర్ నగర్ వాస్తవ్యులు ఎం నాగభూషణం కుమారుడు కార్తీక్ అయ్యప్ప స్వామి నివాసంలో బుధవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. భజన పాటలతో అందరిని అలరించారు.



కాలనీలో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

# న్యూ భరత్ నగర్‌లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( ఉప్పల్ నియోజకవర్గం ) నవంబర్ 26 (ప్రభాత ఉదయం) న్యూ భరత్ నగర్ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడతానని స్థానిక రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం ఉప్పల్ డివిజన్ లోని న్యూ భరత్ నగర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి అన్నారు. కాలనీలో వెంటనే రూ.19 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ రజితాపరమేశ్వర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీ లో త్వరలోనే సీసీ రోడ్లను సైతం నిర్మాణం చేపడతామని అన్నారు. అభివృద్ధి పనులను చేపట్టి ఇతర అన్ని రకాలలో నెలకొన్న సమస్యలకు పరిష్కార మార్గం చూపిస్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈ వెనీల్ గౌడ్, ఏ ఈ రాజ్ కుమార్, శానిటేషన్ డి ఈ సాయి తరుణ్, న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నాగేశ్వర్ గౌడ్, కడిగా శేఖర్, ఉపాధ్యక్షులు మెట్టు కనకా రెడ్డి, సల్లా ప్రభాకర్ రెడ్డి, వేముల దుర్గారెడ్డి, జాయింట్ సెక్రెటరీ దోమకొండ నరసింహులు, ఆర్గనైజర్ సెక్రెటరీ కూశంగళ రవి ముదిరాజ్, హరి శంకర్, సుందర్ రావు, సోమాచారి, కల్చరల్ కార్యదర్శి విగ్రహాల శ్రీకాంత్ చారి, ఆలయ కమిటీ అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్, పంగ నరసింహారెడ్డి, అన్నపురెడ్డి వెంకటరెడ్డి , వెంకటయ్య ,సురేష్ గౌడ్, నరసింహచారి, సుందర్ రావు, గౌరిశెట్టి చంద్రశేఖర్, మిశ్రీలాల్ గోండు, కైలా కృష్ణారెడ్డి, సల్ల ప్రతాప్ రెడ్డి, పూస నరసింహులు, న్యూ భరత్ నగర్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేసిన డి బి ఆర్ సి స్వచ్ఛంద సంస్థ.

# సఫాయి కర్మ చారి ఫైనాన్స్ కార్పొరేషన్ కార్మికులను ఆదుకోవాలి: జాన్ మైఖేల్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (కాప్రా సర్కిల్) నవంబర్ 26 (ప్రభాత ఉదయం) సఫాయి కర్మచారి ఫైనాన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కార్మికులకు అండగా నిలవాలని జాన్ మైకేల్ అన్నారు. బుధవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాల మేరకు కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, కాప్రా డివిజన్ లో ఇంటింటికి వ్యాపార స్థలాల నుంచి చెత్త సేకరించే స్వచ్ఛ ఆటోల వారికి సాకేత్ ట్రాన్స్ఫర్ స్టేషన్ దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో స్వచ్ఛ ఆటోల విషయంలో రాగ్ పిక్చర్స్ స్క్రాప్ వెండర్స్ వద్ద పనిచేసే పని వారికి కేంద్ర సామాజిక న్యాయం జరగాలని అన్నారు. సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సమన్వయంతో జాతీయ సఫారీ కర్మచారి ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కార్మికులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పథకాల విషయాలు తెలియజేస్తూ సమావేశం నిర్వహించామని చెప్పారు. ఇందులో భాగంగా ప్రతి స్వచ్ఛ ఆటో డ్రైవర్ కార్మికుడు వారి కుటుంబ సభ్యుల నమోదు కార్యక్రమాన్ని చేపడుతామని అన్నారు. అందుకు ప్రతి కార్మికుడు సహకరించలన్నారు. పారిశుద్ధ్య కార్మికులు కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేసుకోవలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బి బి ఆర్ సి అనగా దళిత్ బహుజన్ రిసోర్స్ సెంటర్ ఎన్జీవో సంస్థ వారు ఈ యొక్క కార్యక్రమాన్ని వివరించి సభ్యులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎన్జీవో సంస్థ నిర్వాహకులు జాన్ మైకేల్ జిహెచ్ఎంసి కార్పొరేషన్ జవాన్ సుదర్శన్, రామకృష్ణ, ధర్మేందర్, శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏ అరవింద్, అంజలి, కోటేశ్వరి, రిక్షా కార్మికుల సంఘం నాయకులు చిన్న నరసింహ తదితరులు పాల్గొన్నారు.



**విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పదోన్నతి పొందిన రవీందర్ ను సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్1104 యూనియన్ రాజేంద్రనగర్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి అజీమ్. రవీందర్ ప్రస్తుతం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని గగన్ పహాడ్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ పనిచేస్తున్నారు. పదోన్నతి పొందిన రవీందర్ ను శాలువాతో సత్కరించి అజీమ్ శుభాకాంక్షలు తెలియజేశారు.**

# పాలెం గ్రామంలో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



బిజినేపల్లి, నవంబర్ 26 (ప్రభాత ఉదయం)బిజినేపల్లి మండల పరిధిలో పాలెం గ్రామంలో భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు సందర్భంగా రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్, జి మురళి కృష్ణయ్య, రాములు, తిరుపతయ్య, దశరథం వెంకటయ్య ,సయ్యద్ ఖిజర్ లు పాల్గొన్నారు.

# మహా పడిపూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్ చెరు నవంబర్ 26(ప్రభాత ఉదయం): అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని ప్రార్థించినట్లు కాంగ్రెస్ పార్టీ పటాన్ చెరు ఇంఛార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని జానకంపేట్ గ్రామంలో సంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో చేసిన అయ్యప్ప స్వామి భజనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608